


**సంగారెడ్డిలో ఘనంగా గ్రామ పాలన అధికారుల అవగాహన సదస్సు**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన గ్రామ పాలన అధికారులు**

# ప్రభుత్వ పెద్దలకు రుణపడి ఉందాం..

## టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి

- భూ భారతి చట్టం రెవెన్యూ చరిత్రలో నూతన అధ్యాయం..
- సంగారెడ్డి జిపిఓల జిల్లా సదస్సులో జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి
- ప్రభుత్వం మనకు అండగా ఉంది..
- టిజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక
- స్వేచ్ఛగా రెవెన్యూలోకి రండి...
- జీపీఓల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్ర రావు, వి.లక్ష్మీ నరసింహులు
- భూ భారతి చట్టంపై సమగ్రంగా విశ్లేషించిన ముఖ్య అతిథులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 22(కెరటం ప్రతినిధి)**

క్షీణించిపోతున్న రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తెస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉందాం.. కొందరు వ్యక్తులు రెవెన్యూ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరిస్తున్నారు.. అది సరికాదు.. చేతనైతే ప్రభుత్వ నిర్ణయాలను స్వాగతిద్దాం..తప్పుడు విమర్శలు చేసి చరిత్ర హీనులు కావద్దు.. అని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ఎంతో శ్రమించి మన ప్రభుత్వ పెద్దలు తీసుకొచ్చిన చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని అవహేళన చేసిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో కూడా సహించను.. రెవిన్యూ వ్యవస్థను కించపరిచేలా పత్రికల్లో, సోషల్ మీడియాలో కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని చరిత్ర క్షమించదు అని లచ్చిరెడ్డి హెచ్చరించారు.. రెవిన్యూ వ్యవస్థ అంటేనే ఒక ఆత్మగౌరవం.. ఇలాంటి వ్యవస్థ పట్ల చులకనగా మాట్లాడే వారికి గట్టిగా గుణపాఠం చెబుతాం అని సంగారెడ్డి గడ్డపై జీపీఓల కరతాళ ధ్వనుల మధ్య తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి ధ్వజమెత్తారు. జిపిఓల విధులు, బాధ్యతలు... భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి చైర్మన్ లచ్చిరెడ్డి గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీ నరసింహులు, టిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సుకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారానే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టాలను అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారత్ చట్టంపై సమగ్రమైన విధానాన్ని రూపొందించారని అన్నారు. ఇటీవల కొందరు జిపిఓల విధివిధానాలు, జీవోలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదని లచ్చిరెడ్డి సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించి ఖరారు చేసిన చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక చర్యలకు పాల్పడి చరిత్ర హీనులుగా మిగిలి పోవద్దని లచ్చిరెడ్డి హెచ్చరించారు. జిపిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీ నరసింహులు... మాట్లాడుతూ జిపిఓ లను కొందరు తప్పుదారి పట్టించేలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారని మా దృష్టికి వచ్చిందని ఇది సరికాదని హెచ్చరించారు. గత ఐదేళ్లుగా రెవెన్యూ వ్యవస్థ నుంచి వేరుపడి అనేక విధాలుగా అవమానాలు భరించామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం రావడమే కాకుండా పూర్వ విఆర్వో, వీఆర్ఏల కుటుంబాల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వానికి తాము రుణపడి ఉంటామని, అపోహలు ఎవరు నమ్మవద్దని జిపిఓ లకు సూచించారు. టిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక మాట్లాడుతూ... భూ భారతి చట్టం రూపకల్పంలో లచ్చి రెడ్డి గారి పాత్ర చాలా ఉందని అన్నారు. ప్రభుత్వానికి విలువ తెచ్చేలా, భూ సమస్యలకు పరిష్కారం చూపే భూ భారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించడంలో లచ్చి రెడ్డి గారు ప్రభుత్వ పెద్దలతో కలిసి పనిచేశారని రమేష్ పాక సూచించారు. జిపిఓల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రన్న, రాష్ట్ర నాయకులు...వరంగల్ వేణు, శ్రీను, వికారాబాద్ మల్లన్న, హనుమకొండ శ్రీకాంత్, గద్వాల్ షెక్ షావళి, మేడ్చల్ ప్రకాష్.. మాట్లాడుతూ... కొందరు కావాలని జిపిఓల ను అయోమయానికి గందరగోళాని గురి చేస్తున్నారని అలాంటి వారి పట్ల జిపిఓ లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం జీపీఓల క అండగా ఉందని ప్రభుత్వం మనకు అన్ని రకాల హక్కులు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని గజమాలతో, శాలువాలతో జిపిఓలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శివరాం, మల్లేష్, శ్యామ్, అరుణ్, రామచంద్రయ్య, యాదగిరి, శేఖర్, బోళ్ల శ్రీను, ఆర్ వేణు, సీహెచ్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**కెరటం న్యూస్ ఆధ్వర్యంలో మెమోంటో బహుకరణ..**

సంగారెడ్డిలో జరిగిన గ్రామ పాలన అధికారుల అవగాహన సదస్సులో టిజిఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థకు చేస్తున్న విశిష్ట సేవలకు గాను ప్రత్యేకంగా ప్రచురించిన కథనాన్ని కెరటం న్యూస్ ఆధ్వర్యంలో మెమోంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో కెరటం న్యూస్ ప్రతినిధులు వనం నాగయ్య, జెల్ది శామ్, వనం సచిన్, జాన్‌పాటి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.



